


# సుడిగుండాలు

బోళ్ళ బుల్లిరాజు

ఆర్. టి. సి. బస్ స్టాండులో నిలబడ్డాను. విశాఖపట్నం బస్ కోసం వెయిట్ చేస్తున్నాను. ఎదురుగా వున్న ఇంపీరియల్ హోటల్లోనుండి రేడియో సిలోన్‌వారు ప్రసారం చేస్తున్న సినిమా పాటలు వినబడుతున్నాయి. గాని బస్‌స్టాండులో ప్రయాణీకులు ఎవరి హడావిడిలో వాళ్ళున్నారు. టైం చూశాను. బస్ యింకో పావుగంటదాకా రాదు. చుట్టూ కలియజూస్తున్న నా కళ్ళు ఒక చోట నిలకడగా నిలిచిపోయాయి. అక్కడ ఒక అజంతా సుందరిలాంటి అమ్మాయి వుంది. నా చూపు ఆ అమ్మాయిమీద అలానే నిలిచిపోయింది.

పదిహేడేళ్లుండవచ్చు. పసిమి యౌవ్వనంలో మిసమిసలాడుతూంది. సన్నగా పొడుగ్గా నాజూకుగా వుంది. ఆ నిండైన విగ్రహానికి కలువ రేకుల్లాంటి కళ్ళున్న గోలముఖం ఆపిల్ పండును మరపించే విధంగా వున్న బుగ్గలతో అందంగా వుంది. నిజానికి నామట్టుకు నాకు చాలా అందంగా డ్రీమ్ గర్ల్‌లా అనిపించింది. ఏమిటో...ఏమిటో గాని ఆ అమ్మాయిని చూస్తుంటే గుండెల్లో ఏదో గుబులు రేగింది.

ఉన్నట్లుండి ఆ అమ్మాయి నా వంక చూసింది. మా నాలుగు కళ్ళు కలుసుకున్నాయి. ఒక్కక్షణం దొరికిపోయిన దొంగలా కంగారుపడ్డాను కానీ చూపు మరల్చుకోలేక పోయాను. ఆమెమాత్రం వెంటనే చూపు మరల్చుకొంది. కానీ మరుక్షణమే ఆ కళ్లు నా వైపు ఎగిరొచ్చాయి. కళ్ళతోనే ఏమో పలకరిస్తున్నదా అనిపించింది కాని నాకేం అర్థం కాలేదు. చిన్నగా నవ్వాను.

ఆమె అధరాలు విచ్చుకున్నాయి. ఆమె పెదాలపై చిరునవ్వు మొలకెత్తింది. దొండపండు లాంటి ఎర్రని ఆ పెదాల్ని చూస్తుంటే నోరూరింది నాకు.

అంతలోనే విశాఖపట్నం పోయే బస్ వచ్చేసింది. టైం చూశాను. ఐదు నిముషాలు ముందే వచ్చేసింది. నిజం చెప్పాలంటే నాకు ఆర్.టి.సి. మీద చాలా కోపం వచ్చింది. రైల్వేవారు ప్రకటించిన టైంకు లేటుగా వస్తాయిగాని ముందుగా రావు రైళ్ళు. కాని ఈ బస్ సర్వీస్ అటూ ఇటూ కాకుండా వచ్చి పోతాయి. ప్రకటించిన సమయానికి బస్సులు వచ్చి పోతాయి కూడా. తిట్టుకొంటూనే బస్ వైపు నడిచాను. నడుస్తూనే అమ్మాయిని చూశాను, ఇదే చివరి చూపనుకున్నట్లు. ప్రపంచమంతట్లో ఇదీ ఒక వింత అన్నట్లు ఆ అమ్మాయి నా వైపే వస్తున్నది, అంతే కాదు ఈ బస్‌కే

---

చేయుటద్వారా "శాపవిముక్తి"ని పొంది, రాక్షసజన్మను విడిచి తిరిగి దివ్యపురుషుడై తనలోకానికి వెళ్ళిపోయాడు

చిన్నారి బాలలూ! మంచివారికి మంచే జరుగుతుంది. చెడ్డవారికి చెడ్డే జరుగుతుంది. కాబట్టి మీరు మంచి మనసును కలిగియుండి, మంచిగా వుండుటను నేర్చుకోవాలి.

★

నన్న మాట. ఆమె బస్ ఎక్కింది. వెనుకనే నేనూ ఎక్కాను. కండక్టరు టిక్కట్లు ఇస్తున్నాడు. అమె కాకినాడ అని చెప్పటం నాకు స్పష్టంగానే వినిపించింది. నేను విశాఖపట్నం వెళ్ళాలి. నేనుకూడా కాకినాడలో దిగిపోతే..." ఆలోచిస్తున్నాను.

"నువ్వు మరచిపోతే నేను మాత్రం ఏం చేయగలనమ్మా దిగు. దిగు" అన్న కండక్టరు మాటలు విని కాస్త చొరవచేసి ఏమిటండీ అని అమ్మాయి నడిగేశాను.

"బాగ్‌లో డబ్బు ఉందనుకొని వచ్చేశానండి. తీరా చూస్తే డబ్బు పెట్టుకొన్న బాగ్ మరచిపోయి ఇంకో బాగ్ తెచ్చేసుకొన్నాను" అందా అమ్మాయి బేలగా. ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "త్వరగా...త్వరగా" అంటున్నాడు కండక్టరు. నేను డబ్బు యిస్తూ రెండు కాకినాడ అన్నాను. కండక్టరు టిక్కెట్లు యిచ్చాడు. ఒకటి ఆమె కిచ్చాను. ఆమె అదేరకంగా చూసింది. "అన్యథా భావించకండి. ప్లీజ్" అన్నాను. చిన్నగా నవ్వింది. ఆమె కళ్ళలో కృతజ్ఞత ప్రతిబింబించింది. లోపల సీట్లు ఖాళీగాలేవు. కానీ, ఆడవాళ్ళ సీట్లలో రెండు ఖాళీలున్నాయి, ఆమె వెళ్ళి ఒక సీట్లో కూర్చుంది. ప్రక్కసీట్లో కూర్చుందామా అనుకొన్నాను. కాని ఆమె ఏమనుకొంటుందోనని సంశయించాను. అంతలోనే ఆమె అంది "ఇలా కూర్చోండి" అని. వీణానాదంలాంటి ఆమె కంఠస్వరానికి మైమరచిపోతూ ప్రక్కనే కూర్చున్నాను. అమె ఒంటి మండి వస్తున్న సువాసనలు నన్ను మత్తెక్కిస్తున్నాయి.

"చాలా థాంక్సండి. మీరేగనుక టక్కెట్టు తీయకపోయి ఉంటే నేనీరోజు ప్రయాణం మానుకోవలసి వచ్చేది. మా అమ్మ నేను రాకపోయేసరికి ఎంతో కంగారుపడి ఉండేది. మీ అడ్రసు ఇచ్చారంటే నేను ఇంటికి వెళ్ళగానే డబ్బు పంపిస్తాను.

ఆమె మాట్లాడుతుంటె ఎర్రని ఆమె పెదాలు చేసే నాట్యాన్ని చూస్తూ ముగ్ధుడనై పోయాను.

"అన్నట్లు చెప్పటం మరచిపోయాను. నాపేరు పద్మిని" అంది పద్మిని.

"మీ అందానికి తగ్గ పేరు" అన్నాను నేను అనాలోచితంగా.

ఆమె అధరాలు ఎర్రబారాయి. చిన్నగా నవ్వింది.

"ఇంతకీ మీపేరు ... అడ్రస్ చెప్పనేలేదు" అంది పద్మిని.

"రామారావు" చెప్పాను.

చిన్నపనిమీద కాకినాడ వెడుతున్నానని అబద్ధం కూడా చెప్పేశాను నిజానికి నేను వెళ్ళేది చదువుకొనేదీ విశాఖపట్నంలోనే.

"నేనిక్కడకు బంధువులింటికి వచ్చాను. మా సొంత వూరు కాకినాడ. మీ పని అయిపోయిన వెంటనే మా ఇంటికి రావాలి. మా ఆతిథ్యం స్వీకరించాలి." చనువుగా అంది పద్మిని.

"మీ నాన్నగారేం చేస్తుంటారు." అడిగాను నేను. కొంతమంది అల్లరి అబ్బాయిలు, అమ్మాయిల వెంటపడే టప్పుడు వాళ్ళకి అన్నలూ, తమ్ముళ్ళూ ఉన్నారో లేదో ముందుగా ఎంక్వయిరీ చేస్తారు. అన్నలుంటే వాళ్ళచేత తన్నులు తినకుండా జాగ్రత్త పడేందుకు, తమ్ముళ్ళుంటే వాళ్ళను కాకా పట్టి వాళ్ళద్వారా 'లవ్ లెటర్స్' బట్వాడా చేయించుకొంటారు. కానీ నేనటువంటి ఉద్దేశంతో అడుగలేదు. ఎందుకో నాకు ఎప్పుడూ పద్మిని సమక్షంలోనే ఉండిపోవాలని వుంది.

"మా నాన్న నా చిన్నప్పుడే పోయారు. మా అమ్మకి నేను, నాకు అమ్మ ఇద్దరమే." పద్మిని కంఠంలో విషాదం గూడుకట్టుకొంది అక్షణంలో.

"అనవసరంగా గతాన్ని గుర్తుచేసాను. క్షమించండి" అన్నాను.

"ఫర్వాలేదులెండి. ఇంతకూ మీరు మాఇంటికి వస్తానని అనలేదు తప్పకుండా రావాలి." అని పద్మిని అంటే 'అలాగే' అన్నాను.

"నిజంగా వస్తారా. మాటవరస కంటున్నారా" నమ్మలేనట్లుగా అంది పద్మిని.

"నిజంగా నిజమే" అన్నాను నవ్వుతూ.

'ఒట్టు వేయండి' అందామె చేయి చాపుతూ.

ఆమె అమాయకత్వానికి నవ్వు వచ్చింది నాకు. ఆమె చేతిలో చెయ్యివేశాను నవ్వుతూ. ఆమెస్పర్శ నాలో ఏవో మధురమైన కోరికల్ని రేపింది. మృదువుగా ఆమె చేతిని నొక్కాను. ఆమె నా కళ్ళలోకి చూచింది. ఆ కళ్ళలో ఏదో వెలుగు ప్రవేశిస్తుంది.

బస్ సడన్ బ్రేకుతో ఆగింది. ఆ కుదుపుకి ఆమె నా ఒడిలోనికి ఒరిగింది. వెంటనే అంత అదృష్టాన్ని ప్రసాదించిన బస్‌కి థాంక్స్ చెప్పుకొన్నాను. మరుక్షణంలో ఆమె సర్దుకు కూర్చుంది. నేను నవ్వాను. ఎందుకో ఆమెకూడా నవ్వేసింది అమాయకంగా. ఒక విధంగా పద్మిని అమాయకత్వమే నన్ను బాగా ఆకర్షిస్తున్నది.

కండక్టర్ కాకినాడ అని అరవటంతో ఉలిక్కిపడి ఆమెవైపు చూచాను. అమెకూడా ఆ స్థితిలోనే ఉంది ఇద్దరం నవ్వుకొంటూ లేచి బస్ దిగాం. అమె ఎడ్రస్ కాగితం నా చేతిలో పెట్టి "సాయంత్రం భోజనానికి వచ్చేయండి.మీ కోసం ఎదురు చూస్తుంటాను. నన్ను నిరాశపరచ వద్దు" అంది పద్మిని. నేను సరే నన్నట్లు తల పంకిస్తూ చనువుగా ఆమె చేయి నా చేతిలోకి తీసుకొని నెమ్మదిగా నొక్కి వదిలేశాను. అమె చిరునవ్వు నవ్వింది. నవ్వుతూనే రిక్షా ఎక్కింది.

* *

సాయంత్రం వరకూ అక్కడక్కడా తిరిగాను. కళ్ళు మూసినా తెరచినా పద్మిని అందమైన రూపం కనబడుతూ ఉంటే పగలే రోడ్లమీద కలలు కన్నాను.

పద్మిని తన జీవిత భాగస్వామి అయితే తన జీవితం స్వర్గ తుల్యమవుతుంది. పద్మిని నడిగి ఆమెకిష్టమయితే నాన్నతో చెప్పాలి. సరిగ్గా విశాఖపట్నం బయలుదేరే ముందే అన్నారు నాన్న ఒరే రామూ! ఇంకా ఎన్నాళ్ళిలా ఉంటావురా త్వరగా పెళ్ళిచేసుకొంటె బాగుంటుంది హోటల్ తిండి తిని బాగా చిక్కిపోతున్నావు. పెళ్ళిచేసుకొంటే కోడలు వండిపెడుతుంది. నీ వెవరయినా ప్రేమిస్తే చెప్పు. వెంటనే పెళ్ళి చేసేస్తాను. నీ మనస్సులో ఏ మున్నా నన్ను తండ్రిగా కాకుండా స్నేహితుడిగా భావించి నాతో చెప్పు. పెళ్ళంటే నూరేళ్ళ పంట. అది నీకు తెలుసు. భార్యాభర్తలు పాలల్లో నీళ్ళలా కలసిపోయి నప్పుడే సంసారం స్వర్గమవుతుంది. నీ అమ్మాయిని ప్రేమించినా నా కభ్యంతరం లేదు. కానీ వేడిరక్తం నీది. కంగారుపడి ఏమీ నిర్ణయించుకోకు. బాగా ఆలోచించి చేస్తావని నాకు నమ్మక ముంది. ఇంతకంటే ఏం చెప్పను" అన్న నాన్నమాటలకు ఉప్పొంగి పోయాను. నిజమే. నాన్న చిన్నప్పటినుండీ నా స్వాతంత్రానికే ఆటంకము కలిగించలేదు.

ఆలోచించుకొంటూ పద్మిని ఇచ్చిన అడ్రసు ప్రకారం వాళ్ళ ఇంటికి వెళ్ళాను. పద్మిని అమ్మగారు చాలా మర్యాదగా ఆహ్వానించి మంచి చెడ్డలు మాట్లాడేరు. తరువాత ఆమెవడ్డిస్తుంటే నేనూ పద్మిని భోజనం ముగించాం. పద్మిని నన్ను తనగదిలోనికి తీసుకు వెళ్ళింది. గది చాలా అందంగా అలంకరించి ఉంది. అందమైన ఫోటోలు గోడల్ని వ్రేలాడుతున్నాయి. పద్మిని నాతో ఎంతో పరిచయమున్న దానిలా చనువుగా ఎన్నో విషయాలు చెప్పింది. నేను మత్తెక్కించే ఆ కళ్ళను, ఆ పెదవుల కలయికను చూస్తూ ఊకొడుతున్నాను. అంతలోనే పది గంటలు కొట్టింది గడియారం.

"అబ్బ! పదయింది. మా అమ్మా, నేనూ రోజూ తొమ్మిదయ్యేసరికి పడుకొంటాం. తొమ్మిది దాటి మెలకువగా వుండొద్దని చెబుతుంది మా అమ్మ. ఈ సరికి అమ్మ నిదురపోయి వుంటుంది. మీరు ఇక్కడనే పడుకోండి. నేను మా అమ్మ దగ్గర పడుకొంటాను." అంటూ ఆమె లైటార్పి బెడ్‌లైట్ స్విచ్ వేసింది. గదంతా గ్రీన్ కలర్ అలుముకొంది. ఆ వెలుతుర్లో ఆమె ఒంపులు మరీ అందంగా కనిపిస్తున్నాయి. అప్పటి వరకూ నిగ్రహించుకొన్న నేను ఇక నిలువలేకపోయాను.నన్ను నేను మరచిపోయాను గభాల్న ఆమెను కౌగలించుకొన్నాను. "పద్మా! నువ్వు లేకుండా బ్రతకలేను." గొణిగాను.నా కంఠం నాకే క్రొత్తగా అనిపించింది. నా కౌగిలిలో ఆమె కరిగిపోయింది. బరువుగా ఊపిరి వదులుతుంది.ఇద్దరం ప్రపంచాన్నే మరచిపోయాం. గడియారం గంటలు కొడుతుంటే అకస్మాతుగా మెలకువ వచ్చింది. పద్మిని మౌనంగా కన్నీరు కారుస్తూ కూర్చుని వుంది మంచం మీద. పరిస్థితి అవగాహన అయింది నాకు. అతి కష్టం మీద ఆమెను ఓదార్చాను పెళ్ళిచేసుకొంటానని చేతిలో చేయివేసి ప్రమాణం చేశాను. అప్పటికికానీ ఆమె కన్నీరు ఆగలేదు. కళ్ళ నీరు తుడుచుకొంటూ నా గుండెల మీద వాలిపోయింది సంతోషంగా.

* *

"ఎంత పని చేశావు రామూ! ఎందుకింత అనాలోచితమైన పని చేశావు" అన్నారు నాన్న

(మిగతా 41 వ పేజీలో)

# యువకవిత

నీ చుట్టూ కవితావస్తువు లుంచుకొని
శబరత్నాకరాన్ని తిరగేస్తుంటే
యువతరం నిన్ను క్షమించదు
తొయ్యాలి వాలుచూపులు
తొ అతేనె ఆనందంతో
సమాజాన్ని కలుషితం చేస్తుంటే
యుగధర్మం నీకు మరణశిక్ష విధిస్తుంది
అమెరికాలో నాలుగేళ్ళకోసారి
జరిగే సంతనిచూచి మోసపోకు
గార్దభానికీ గజానికీ జరిగే
కుస్తీపోటీలో ఎవరుగెలిచినా
అంతిమ విజయం క్యాపిటలిజానికే
ప్రళయరుద్రునిలా లేచిన
కార్మిక కెరటాలతో
తూరుపు ఎర్రబడింది
ఘర్మజలంతో సమసమాజాన్ని
నిర్మించింది సోవియటుసమాఖ్య
అందుకే హిమాంశు చందాన్ని
గండోలి గానాన్ని మరచిపో
అక్కడ వియత్నాంలో
పసిపిల్లలు తుపాకీతో
ఓనమాలు దిద్దుతూ
బాంబులతో గోళీలాడారు
క్యాపిటలిజానికి సమాధికట్టారు
ఇకనైనా ఘనకాలాన్ని
ఘనసారాన్ని వర్ణించకు!

— చంద్రమోహన్

# సుడిగుండాలు

(24 వ పేజీ తరువాయి)

నేను చెప్పిందంతా విని.

అనుకొని నవ్వుకొన్నాను. ఆలోచనలనుండి తేరుకొనే సరికి పద్మిని ఇల్లు చేరుకొన్నాను. ఉత్సాహంగా తలుపు తట్టబోయాను. కానీ లోపలనుండి ఏదో మగ గొంతు గట్టిగా వినబడుతుంటె

చేయటం? ఇక ఒక్కటే గత్యంతరం అది..అది..

ఉద్రేకంగా రైలు కట్టవైపు నడిచాను. దూరంగా ఎక్కడో రైలు కూత వేసింది రైలు పట్టాలమీద తల పెట్టి పడుకొన్నాను.గంటముందు